శీతల ఎడారి ప్రాంతం.. జీవ వైవిధ్యానికి నిలయం

టండ్రా మండలం

ఉనికి - విస్తరణ

- ఈ భూమిలో 65 డిగ్రీలు ఉత్తర అక్షాంశానికి ఉత్తరంగా ఉన్న కోనిఫెర్రస్ అడవులకు ఉత్తరాన మంచుతో కలిగిన భూమి వ్యాపించి ఉంది. దీన్నే టండ్రా మండలం అంటారు.
- టండ్రా ప్రాంతాలు చాలా వరకు జనావాసాలు లేని శీతల ఎడారులు టండ్రా ప్రాంతాలు చాలా వరకు ఉత్తరార్ధ గోళానికే పరిమితమై ఉన్నాయి.

శీతోష్ణస్థితి

- సూర్యాస్తమయానికి తరువాత, సూర్యోదయానికి ముందు చాలా కాలంపాటు ఆకాశంలో సంధ్య వెలుతురు ఉండటం వల్ల ఈ ప్రాంతాల్లో కటిక చీకటి ఏర్పడదు.
- ఈ కాలంలో భూమిని కప్పి ఉంచే మంచుపొర మీద పడి పరావర్తనం చెందే నక్షత్రాల కాంతి, ఆకాశంలో అప్పుడప్పుడూ ఏర్పడే ఆకుపచ్చ, ఎరుపురంగు తెరలు కూడా ఇందుకు దోహదం చేస్తాయి.
- ఈ రంగు తెరలను అరోరాబొరియాలిస్ అంటారు. దక్షిణార్ధగోళంలో ఈ వెలుతురును ఆరోరా ఆస్ట్రిలియస్ అని పిలుస్తారు.
- ప్రధానంగా ఉత్తర అమెరికా, కెనడా ధ్రువం వైపు అంచుల్లోని ప్రాంతాలు, గ్రీన్ ల్యాండ్ సముద్రతీర అంచుల్లోని ప్రాంతాలు.
- ఆసియాలోని రష్యా, సైబీరియా ప్రాంతాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.

ఉష్ణోగ్రత

- సంవత్సరంలో కనీసం 9 నెలలపాటు ఉష్ణోగ్రత నీరు ఘనీభవించే స్థానం కంటే తక్కువగా ఉంటుంది. జనవరి, ఫిబ్రవరి నెలలో వరుసగా -34 డిగ్రీల సెంటీగ్రేడ్, -45 డిగ్రీల సెంటీగ్రేడ్ అతి తక్కువ సరాసరి ఉష్ణోగ్రతలు నమోదవుతాయి.
- సముద్రతీర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కొంచెం అధికంగా ఉంటాయి. వేసవికాలం చలిగా నిడివి తక్కువగా ఉన్నా వేసవికాలంలో అత్యధిక ఉష్ణోగ్రతలు మాత్రం 21 సెంటీగ్రేడ్ కంటే తక్కువగానే ఉంటాయి.
- వేసవికాలంలో అత్యధిక ఉష్ణోగ్రతలు మాత్రం 21 డిగ్రీల సెంటీగ్రేడ్‌ను అధిగమించవచ్చు. టండ్రాల్లో వేసవి సగటు ఉష్ణోగ్రత 12 డిగ్రీల సెంటీగ్రేడ్.

వర్షపాతం

- ఈ ప్రకృతిసిద్ధ మండల అవపాతం ప్రధానంగా చక్రవాత రకానికి చెందింది. సంవత్సర సరాసరి అవపాతం సుమారుగా 25 సెం.మీ. వరకు ఉంటుంది. వేసవికాలంలో అవపాతం ఎక్కువగా సంభవిస్తుంది.
- తక్కువగా ఉంటే ఈ కాలంలోనే కొద్దిపాటి వర్షపాతం కూడా సంభవిస్తుంది. సంవత్సరంలో చాలాకాలంపాటు పొడిగా ఉండే పిండి వంటి హిమపాతం సంభవిస్తుంది.

వృక్ష సంపద

- టండ్రాలోని పొదల సరిహద్దుల్లో ప్రారంభమయ్యే ఈ గడ్డి భూములు విశాలమైన ప్రాంతాలను ఆక్రమిస్తాయి. దీన్ని టండ్రా భూముల సహజ వృక్ష సంపద విశిష్టంగా పేర్కొనవచ్చు.
- మోసెస్, లైక్రెన్లు, సెడ్జిలు అనేక రకాల పూల మొక్కలు అక్కడక్కడా చిట్టిపొదలు కూడా పెరుగుతాయి.
- మంచుపొర కరిగిపోయిన వెంటనే చిన్న చిన్న పూల మొక్కలు రంగురంగుల పూలను పూచి రంగుతివాచీలను పరిచినట్లుగా ఏర్పడతాయి.
- ఇక్కడ ప్రధానంగా లిల్లీలు, బటర్‌కప్‌లు, వయొలెట్లు మొదలైన పూల మొక్కలు పెరుగుతాయి.

జంతుసంపద

- జంతువుల్లో కస్తూరి మృగం, ధ్రువపు జింక, ధ్రువపు తోడేళ్లు, ధ్రువపు గుంటనక్కలు, ధ్రువపు కుందేళ్లు, లెమింగ్ మొదలైనవి ముఖ్యమైనవి.
- టార్మిగాన్, ధ్రువపు గుడ్లగూబ మొదలైన వివిధ రకాల పక్షులు కూడా జీవిస్తాయి.

రూకరీ

- తీర ప్రాంతాల్లో అక్కడక్కడ మంచుపొర లేని శిలామయ భూములు ఉంటాయి. అలాంటి ప్రాంతాల్లో వివిధ రకాల పక్షులు గుంపులు గుంపులుగా జీవిస్తాయి.
- ఈ పక్షులు గుంపులుగా జీవించే ఇటువంటి ప్రాంతాలను రూకరీలు అంటారు. ఈ ప్రాంతాల్లోని జలాశయాలు చేపలను తినే వివిధ పక్షులను ఆకర్షిస్తుంటాయి.
- మంచు ఎడారి ఓడ అని ధ్రువపు జింకను పిలుస్తారు.

జనాభా

- ఇక్కడి ప్రజల ప్రధాన వృత్తి వేటాడటం, చేపలు పట్టడం
- వ్యవసాయం అమల్లో లేదు. ప్రజలు చాలా వరకు వలస జీవనానికి అలవాటు పడి ఉన్నారు.

లాప్‌లు

- యూరేషియాలో టండ్రా జాతి ప్రజలను లాపులు అంటారు.
- లాపులు ఎస్కిమోల కంటే నాగరికత ఉన్నారు
- లాపుల ఆర్థిక వ్యవస్థకు ఆధారం రెయిన్ డీర్, ఈ జంతువులను మందలుగా మేపుతారు. చేపలు పట్టడం వీరి ముఖ్యవృత్తి.
- రైల్వే విమాన మార్గాలు ఏర్పడటంతో లాపుల్లో నాగరికత అభివృద్ధి చెందుతుంది
- యురేషియాలోని టండ్రా మండలంలో కొద్ది సంఖ్యలో నివసించే లాప్‌లు మాత్రం రెయిన్ డీర్ పెంపకమే ప్రధాన వృత్తిగా జీవిస్తున్నారు. ధ్రువపు జింకలు అక్కడి ప్రజలకు మాంసం, పాలు, చర్మాలు అందించడంతో పాటు సరకుల రవాణాకు కూడా ఉపయోగపడుతున్నాయి.
- ఇక్కడి ప్రజల పెంపుడు జంతువు ధ్రువపు జింక.

ఎస్కిమోలు

- ఉత్తర అమెరికాలోని టండ్రా ప్రాంతపు ప్రజలను ఎస్కిమోలు అంటారు.

ఇగ్లూ

- ఎస్కిమోలు శాశ్వత నివాసాలు ఏర్పరుచుకోరు. వీరు మంచుతో నిర్మించిన ఇగ్లూ అనే ఇళ్లలో నివసిస్తారు.

స్లెడ్జిబండి

- ఎస్కిమోలు రవాణాకు కుక్కలతో లాగించే స్లెడ్జి బండ్లను ఉపయోగిస్తారు

కాయక్

- ఎస్కిమోలు తీర ప్రాంతాల్లో నివసిస్తూ సముద్ర జంతువులను వేటాడి జీవిస్తారు. వేసవిలో కాయక్ అనే పడవల మీద వెళ్లి వేటాడతారు.

యాకుట్స్, సామమోడులు

- సైబీరియన్ టండ్రాల్లో నివసించే జాతులను యాకుట్స్, సామయోడులు అని పిలుస్తారు. వీరి ముఖ్యవృత్తి వేటాడటం, చేపలు పట్టడం

ఛుక్ చీజ్

- వీరు సీల్స్, వాల్ రస్ జంతువులపై ఆధారపడి బతుకుతారు.

ఆర్ఆర్‌బీ - గ్రూప్స్ ప్రత్యేకం
జీవ భూగోళ శాస్త్రం

- సీల్ ఆయిల్‌ను దీపాలకు ఉపయోగిస్తారు.
- వీరు తమ ఇళ్లను జంతు చర్మాలతో నిర్మిస్తారు.
- ఇవి సెమీ సర్క్యులర్ ఆకారంలో ఉంటాయి. ఆ జాతి ప్రజలు రష్యాలో నివసిస్తున్నారు

హస్కీస్

- టండ్రా ప్రాంతంలోని కుక్కలను హస్కీస్ అంటారు.

అభివృద్ధి

- ధ్రువపు జింకల పెంపక క్షేత్రాలను నెలకొల్పుతారు.
- రష్యా కెనడా దేశపు ప్రభుత్వాలు నెలకొల్పుతాయి.
- వీటి ద్వారా స్థానికవాసుల ఆహారపు అవసరాలను పూర్తిగా తీర్చి వీరు సంచార జీవనాన్ని విడనాడి స్థిర నివాసాలను ఏర్పరుచుకోవడానికి ప్రయత్నిస్తారు.

తులే ఎయిర్ పోర్ట్

- గ్రీన్‌ల్యాండ్‌లో తులే ఎయిర్‌పోర్ట్ కేంద్రం ఉంది. ఇది ఉత్తర ధ్రువానికి 150 కి.మీ దూరంలో ఉంది. ప్రపంచంలో ఉత్తరాన ఉన్న అతిపెద్ద ఎయిర్ బేస్ ఇదే.
- ఈ ప్రాంతాలు ఎన్నటికీ అభివృద్ధికి నోచుకోలేవు.

ప్రధాన పార్కులు, వన్య సంరక్షణ కేంద్రాలు

- ప్రపంచంలో వివిధ రకాలైన శీతోష్ణస్థితులు, వృక్ష సంపద కలిగి ఉండటం వల్ల వాటికి అనుగుణంగా జంతుసంపద విస్తరించి ఉంది. జనాభా పెరుగుదలతో అడవుల్లోని వన్యప్రాణుల సంఖ్య తగ్గిపోతూ ఉంది. వీటిని సంరక్షించడానికి ఏర్పాటు చేసినవే పార్కులు, వన్య ప్రాణి సంరక్షణ కేంద్రాలు.

ప్రపంచంలో ప్రధాన జాతీయ పార్కులు, వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు

- ఆఫ్రికా – జంతు సంపదకి పుట్టినిల్లుగా పేర్కొంటారు. జంతువుల సంరక్షణ కోసం అనేక పార్కులు, శాంక్చురీలను ఏర్పాటు చేశారు.

ఆఫ్రికా

1. **టాంజానియా**
   - జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు : శరెంగెట
   - ఇతర సమాచారం : ప్రపంచంలో క్షీరదాల వలస అధికం. (గిరిజన ప్రాంతం)
2. **నమీబియా**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** నమీబ్ నెకల్‌ఎట్
   - **ఇతర సమాచారం :** ప్రపంచంలో ప్రాచీన ఆవరణ వ్యవస్థ కలిగి ఉంది.
3. **దక్షిణాఫ్రికా**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** క్రూఘర్
   - **ఇతర సమాచారం :** 500 సంవత్సరాల క్రితం చనిపోయిన చెట్లు ఉన్నాయి
4. **జింబాబ్వే**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** విక్టోరియా ఫాల్స్
   - **ఇతర సమాచారం :** –
5. **ఘనా**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** వెచియు కమ్యూనిటీ, హిపో సంరక్షణ కేంద్రం
   - **ఇతర సమాచారం :** హిపోపొటామస్ సంరక్షణ
6. **కెన్యా**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** మసాయి నేషనల్ పార్కు
   - **ఇతర సమాచారం :** గేమింగ్ పార్క్

దక్షిణ అమెరికా

1. **చిలీ**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** టోరస్ డెల్ పైన
   - **ఇతర సమాచారం :** మంచి అందమైన ప్రదేశం, పర్వతాలు అతి పెద్ద హిమనీనదాలతో ఏర్పడింది
2. **ఈక్విడార్**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** గేలపోగస్
   - **ఇతర సమాచారం :** ప్రపంచంలో ఎక్కడా కనపడని జీవులను కలిగి అవి అంతరించిపోయే దశలో ఉన్నాయి.
3. **అర్జెంటీనా**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** ఈగ్వాంగ్
   - **ఇతర సమాచారం :** ర్యాపిడ్స్ కలిగిన ప్రాంతం
4. **వెనుజులా**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** కనెమా
   - **ఇతర సమాచారం :** ప్రపంచంలో అతిపెద్ద జాతీయ పార్కుల్లో ఒకటి. ప్రపంచంలో ఎత్తయిన జలపాతం ఏంజిల్స్ జలపాతం ఇక్కడ ఉంది.

ఆసియా

1. **నేపాల్**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** సాగరమాతా నేషనల్ పార్క్
   - **ఇతర సమాచారం :** ప్రపంచంలో ఎత్తయిన నేషనల్ పార్క్
2. **చైనా**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** జీజాగోయ లోయ
   - **ఇతర సమాచారం :** వివిధ రంగుల సరస్సులు, మంచు శిఖరాలతో ఉంటుంది
3. **టర్కీ**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** గోరిమ
   - **ఇతర సమాచారం :** క్రమక్షయంతో కూడిన రాతి నివాస స్థలాల్లో కూడి ఉంది
4. **ఇండోనేషియా**
   - జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు : కొమొడో
   - **ఇతర సమాచారం :** ప్రపంచంలో పెద్దదైన బల్లులతో కూడిన దీవి
5. **థాయిలాండ్**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** ఎలిఫెంట్ నేచర్ పార్క్

ఇతర సమాచారం : ఏనుగుల రక్షణ కోసం ఏర్పాటు చేశారు

ఉత్తర అమెరికా

1. **అమెరికా**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** గ్రాండ్ కెన్యన్
   - **ఇతర సమాచారం :** కొలరాడో నది ప్రవహిస్తుంది. ప్రపంచంలో లోతైన అగాధదరిని ఏర్పరిచింది
2. **గ్వాటేమాలా**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** టికాల్
   - **ఇతర సమాచారం :** మాయా చరిత్రకు సంబంధించిన ప్రాంతం
3. **కెనడా**
   - **జాతీయ పార్కులు/ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు :** బానోప్
   - **ఇతర సమాచారం :** కెనడాలోని మొదటి జాతీయ పార్క్ ఇది

జీకే పబ్లికేషన్స్ సౌజన్యంతో..

విద్య, ఉద్యోగ సమాచారం

డీఎల్ ఎస్ స్కూల్‌లో..

హైదరాబాద్ ఆర్‌సీఐలోని డిఫెన్స్ ల్యాబొరేటరీస్ స్కూల్ (డీఎల్ ఎస్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 13
- **పోస్టులు:** టీజీటీ, నర్సరీ మదర్ టీచర్, ఆర్ట్ టీచర్, డ్యాన్స్ టీచర్, అసిస్టెంట్ ఆఫీస్ సూపరింటెండెంట్, అడ్మిన్ అసిస్టెంట్
- **సబ్జెక్టులు:** సోషల్ సైన్స్, ఫిజిక్స్, హిందీ, ఇంగ్లిష్, తెలుగు తదితరాలు
- **దరఖాస్తు:** గూగుల్ లింక్ ద్వారా
- **చివరితేదీ:** మే 2
- **వెబ్‌సైట్:** https://dlsrci.in

సిడ్బీలో...

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిడ్బీ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** అసోసియేట్ మేనేజర్
- **విభాగాలు:** ఎన్విరాన్‌మెంట్ అండ్ సోషల్ సేఫ్‌గార్డ్, మానిటరింగ్ ఎవల్యూషన్, ఎనర్జీ తదితరాలు
- **దరఖాస్తు:** ఈ–మెయిల్ ద్వారా
- **చివరితేదీ:** మే 14
- **వెబ్‌సైట్:** https://www.sidbi.in

ఐఐటీ బాంబేలో...

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ బాంబే)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 17
- **పోస్టులు:** టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ ఇంజినీర్, జూనియర్ మెకానిక్, ఎడిటోరియల్ అసిస్టెంట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 22
- **వెబ్‌సైట్:** https://www.iitb.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- ఆర్.ఆర్.బి : కెమిస్ట్రీ, జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ఆర్ఆర్‌బీ - గ్రూప్స్ ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

ప్రపంచ హిమనీనదాల దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?

1. ప్రపంచ క్షయవ్యాధి రోజును మార్చి 24న నిర్వహిస్తారు. 2025 క్షయ వ్యాధి దిన ఇతివృత్తం ఏమిటి?
   1) Yes we can end TB
   2) Yes we can end TB: commit, invest and deliver
   3) Invest to end TB save lives
   4) Time to end TB
2. పర్యావరణం అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ సహకారంతో జల్‌శక్తి మంత్రిత్వ శాఖతో కలిసి జల్‌శక్తి అభియాన్ క్యాచ్ ది రెయిన్ 2025ను ప్రారంభించిన రాష్ట్రం ఏది?
   1) పంజాబ్ 2) హర్యానా
   3) రాజస్థాన్ 4) గుజరాత్
3. 11వ ఆసియా స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌ను ఏ నగరంలో ఉన్న నరన్‌పురా స్టోక్స్ కాంప్లెక్స్‌లో భారత్ నిర్వహించనుంది?
   1) సూరత్ 2) అహ్మదాబాద్
   3) జామ్‌నగర్ 4) భోపాల్
4. 2024లో భారత బయో ఎకానమీ ఎన్ని బిలియన్లకు చేరుకుంది?
   1) 65 బిలియన డాలర్లు
   2) 150 బిలియన్ డాలర్లు
   3) 160 బిలియన్ డాలర్లు
   4) 170 బిలియన్ డాలర్లు
5. 2030 కామన్వెల్త్ క్రీడలను నిర్వహించడానికి భారత్ బిడ్‌ను సమర్పించనుంది?
   1) తెలంగాణ 2) మహారాష్ట్ర
   3) గుజరాత్ 4) రాజస్థాన్
6. జల ఇంజినీరింగ్‌లో అగ్రగామి అయిన జల శాస్త్రవేత్త గుంటర్ బ్లోష్‌కు ప్రతిష్ఠాత్మక స్టాక్‌హోం నీటి బహుమతి లభించింది. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) ఆస్ట్రియా 2) ఆస్ట్రేలియా
   3) జపాన్ 4) మంగోలియా
7. భారత్, ఏయూ 4వ సముద్ర భద్రతా సంభాషణను ఏ నగరంలో నిర్వహించనున్నాయి?
   1) న్యూఢిల్లీ 2) ముంబయి
   3) నోయిడా 4) గురుగ్రామ్
8. ఈశాన్య భారత్ నుంచి ఎరి సిల్క్ కోసం ఓకో–టెక్స్ సర్టిఫికేషన్ పొందిన సంస్థ ఏది?
   1) Khadi and Village ndustries Commission
   2) North Eastern Handicrafts and Handlooms Development Corporatin
   3) Ministry of Textiles
   4) Central Silk Board
9. 2025లో అంతర్జాతీయ యువజన మార్పిడి కార్యక్రమం కింద భారత్ ఏ మధ్య ఆసియా యువజన ప్రతినిధి బృందాన్ని నిర్వహిస్తుంది?
   1) 1 2) 2 3) 3 4) 4
10. ఫిచ్ రేటింగ్స్ ద్వారా ఆర్థిక సంవత్సరం 27లో దేశ జీడీపీ వృద్ధి అంచనాను ఎంత శాతానికి సవరించారు?
    1) 6.0 శాతం 2) 6.1 శాతం
    3) 6.2 శాతం 4) 6.3 శాతం
11. మ్యూచువల్ ఫండ్ వివరాల కోసం ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ తన మొబైల్ బ్యాంకింగ్ యాప్‌లో ప్రవేశపెట్టిన నూతన ఫీచర్ పేరు?
    1) Invest pro 2) ACE
    3) Smart funds
    4) Wealth track
12. ప్రతి సంవత్సరం ప్రపంచ హిమనీనదాల దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    1) మార్చి 21 2) మార్చి 20
    3) మార్చి 23 4) మార్చి 22
13. ప్రపంచ డౌన్ సిండ్రోమ్ రోజు థీమ్ ఏమిటి?
    1) Empower and Include
    2) Equal Opportunities for All
    3) Improve our Support Systems
    4) Breaking Barries
14. ఎక్సర్‌సైజ్ సీ డ్రాగన్–2026ను ఏ దేశం నిర్వహించింది?
    1) అమెరికా 2) జపాన్
    3) ఆస్ట్రేలియా 4) ఇండియా
15. చాలెంజర్ 150 అనేది ఏ సంస్థ ఆమోదించిన ప్రపంచ లోతైన సముద్ర పరిశోధన పొరవ?
    1) National Aeronautics and Space Administration
    2) United Nations Educational Scientific and cultural organization
    3) National Oceanic and Atmospheric Administration
    4) European Space Agency
16. హిందీ రచయిత వినోద్‌కుమార్ శుక్లా 59వ జ్ఞానపీఠ్ అవార్డును గెలుచుకున్నారు. ఆయన ఏ రాష్ట్రానికి చెందినవారు?
    1) జార్ఖండ్ 2) ఛత్తీస్‌గఢ్
    3) బీహార్ 4) పశ్చిమబెంగాల్
17. కింది వారిలో ఎవరు 2025 సంవత్సరానికి సంగీత కళానిధి అవార్డుకు ఎంపికయ్యారు?
    1) ఆర్‌కే శ్రీరామ్
    2) ఊర్మిళ సత్యనారాయణ
    3) శ్యామల వేంకటేశ్వరన్
    4) టీఆర్ గోండరాజన్
18. క్షయ వ్యాధిని ఎదుర్కోవడానికి 'టీబీ చాంపియన్స్' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
    1) అసోం 2) అరుణాచల్ ప్రదేశ్
    3) త్రిపుర 4) మేఘాలయ
19. న్యూఢిల్లీలో పర్పుల్ ఫెస్ట్–2025ను ఎవరు ప్రారంభించారు?
    1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
    3) హోంమంత్రి 4) విదేశాంగ మంత్రి
20. అంతర్జాతీయ ద్రవ్యనిధి నివేదిక ప్రకారం 2015–25 మధ్య కాలంలో ఏ ప్రధాన ఆర్థిక వ్యవస్థ 0 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది?
    1) ఇండియా 2) జపాన్
    3) అమెరికా 4) శ్రీలంక

సమాధానాలు

1. 2	2. 2	3. 2	4. 1
5. 3	6. 2	7. 1	8. 2
9. 3	10. 4	11. 2	12. 1
13. 3	14. 1	15. 2	16. 2
17. 1	18. 4	19. 3	20. 2

1. ఉత్తరప్రదేశ్‌లోని ఏ ప్రాంతం అధిక నాణ్యత గల చెరకుకు ప్రసిద్ధి చెందింది, జీఐ ట్యాగ్ చేసిన బెల్లం కలిగి ఉంది?
   1) వారణాసి 2) లక్నో
   3) ముజఫర్‌నగర్ 4) ఆగ్రా
2. మిజోరం రాష్ట్రానికి చెందిన పువ్వుల ఎగుమతిని ఏ దేశం మొదటిసారి దిగుమతి చేసుకుంది?
   1) థాయ్‌లాండ్ 2) మలేషియా
   3) సింగపూర్ 4) ఇండోనేషియా
3. అంతర్జాతీయ బానిసత్వం, అట్లాంటిక్ బానిస వ్యాపారం బాధితుల జ్ఞాపకార్థ రోజును ఎప్పుడు నిర్వహిస్తారు?
   1) మార్చి 23 2) మార్చి 24
   3) మార్చి 25 4) మార్చి 27
4. పద్మజానాయుడు హిమాలయన్ జూలాజికల్ పార్క్ దేశంలో మొదటి ఘనీభవించిన జూపార్కును ప్రారంభించింది. ఈ వినూత్న సౌకర్యం అంతరించిపోతున్న హిమాలయ జాతుల జన్యు పదార్థాన్ని సంరక్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ఏ రాష్ట్రంలో ఉంది?
   1) అసోం 2) పశ్చిమబెంగాల్
   3) మేఘాలయ 4) బీహార్
5. నూతన మంచినీటి ఆల్గే 'షియా రోజ్‌మల మైన్సిస్' ఏ రాష్ట్రంలో కనుగొన్నారు?
   1) కేరళ 2) తమిళనాడు
   3) అసోం 4) కర్ణాటక
6. ఇటీవల గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో ఏ నావికాదళ యుద్ధనౌకను ప్రారంభించారు?
   1) Tavasya 2) Beas
   3) Tushil 4) Nilgiri
7. విపత్తు నిర్వహణ కోసం ఉత్పాదక ఏఐ ఆధారిత చాట్‌బాట్‌ను అభివృద్ధి చేయడానికి ఐఐటీ ఢిల్లీతో భాగస్వామ్యం కలిగి ఉన్న సంస్థ?
   1) Indian Space Research Organisation (ISRO)
   2) Centre for Development of Telematics CDOT
   3) National Disaster Management Authority (NDMA)
   4) Bharath Elecronics Limited (BEL)
8. ఆన్‌లైన్ ట్రావెల్ ప్లాట్‌ఫాం గోఐబిబో తన నూతన బ్రాండ్ అంబాసిడర్‌గా ఏ భారత క్రికెటర్‌ను ఎంపిక చేసింది?
   1) రిషభ్ పంత్ 2) సునిల్ గవాస్కర్
   3) విరాట్ కోహ్లీ 4) జస్ప్రీత్ బుమ్రా
9. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో జాయింట్ సెక్రటరీగా నియమితులైనవారు?
   1) రాజీవ్ శర్మ
   2) అనుజ్ కుమార్ సింగ్
   3) పరుల్ గోయల్ గౌడ
   4) విక్రమ్ మెహతా
10. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రవేశపెట్టిన ప్రత్యేక విదేశీ కరెన్సీ టర్మ్ డిపాజిట్ పథకం పేరు?
    1) Diplomat fixed deposit
    2) Embassy fixed deposit
    3) Global currency deposit
    4) Foreign mission Term Deposit
11. రాష్ట్రపతి భవన్ సహకారంతో ఏ ప్రభుత్వ సంస్థ పర్పుల్ ఫెస్ట్‌ను నిర్వహించింది?
    1) సాంస్కృతిక శాఖ
    2) ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ
    3) సామాజిక న్యాయ, సాధికారత శాఖ
    4) హోం శాఖ
12. కాగిత రహిత, డిజిటల్ శాసన ప్రక్రియను రూపొందించడానికి నేషనల్ ఈ–విధాన్ అప్లికేషన్‌లో చేరిన 28వ శాసన సభగా ఢిల్లీ అవతరించింది. NEVAను అమలు చేసిన మొదటి రాష్ట్రం?
    1) మణిపూర్ 2) మిజోరం
    3) నాగాలాండ్ 4) మేఘాలయా

సమాధానాలు

1. 3	2. 3	3. 3	4. 2
5. 1	6. 1	7. 2	8. 1
9. 2	10. 2	11. 3	12. 2

1. బ్యాంక్ ఆఫ్ అమెరికా నూతన ఇండియా హెడ్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ శర్మ 2) కాకు నఖటే
   3) విక్రమ్ సాహూ 4) జిన్ సు
2. స్థూల మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన సత్య హక్కు, బాధితుల గౌరవం కోసం అంతర్జాతీయ దినోత్సవం ఎప్పుడు జరుపుకొంటారు?
   1) మార్చి 23 2) మార్చి 24
   3) మార్చి 25 4) మార్చి 26
3. అంతర్జాతీయ పుట్టబోయే పిల్లల దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
   1) మార్చి 23 2) మార్చి 24
   3) మార్చి 25 4) మార్చి 27
4. 2025 చైనీస్ గ్రాండ్ ప్రిక్స్‌ను ఎవరు గెలుచుకున్నారు?
   1) మాక్స్ వెర్‌స్టాపెన్
   2) లెవిస్ హామిల్టన్
   3) చార్లెస్ లెక్లెర్క్
   4) ఆస్కార్ పియాస్ట్రి
5. 2025, మార్చిలో ఒడిశా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు నియమితులయ్యారు?
   1) జస్టిస్ చక్రధరి శరణ్ సింగ్
   2) జస్టిస్ హరీశ్ టాండన్
   3) జస్టిస్ అరిందమ్ సిన్హా
   4) జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి
6. 2025 పురుషుల, మహిళల కబడ్డీ ప్రపంచకప్ ఫైనల్‌లో భారత్ ఏ జట్టును ఓడించింది?
   1) ఇరాన్ 2) పాకిస్థాన్
   3) బంగ్లాదేశ్ 4) ఇంగ్లండ్
7. కార్పొరేట్ నగదు నిర్వహణ సేవల కోసం ఇటీవల ఏ బ్యాంక్ 'mDigiNext' మొబైల్ యాప్‌ను ప్రారంభించింది?
   1) SBI 2) ICICI Bank
   3) HDFC Bank
   4) Bank of Baroda
8. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఏ రాష్ట్రంలో 800 మెగావాట్ల థర్మల్ యూనిట్ ఏర్పాటుకు రూ.7,500 కోట్ల ఆర్డర్‌ను పొందింది?
   1) మధ్యప్రదేశ్ 2) గుజరాత్
   3) రాజస్థాన్ 4) తెలంగాణ
9. ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ నూతన చైర్మన్‌గా ఎవరు ఎన్నికయ్యారు?
   1) రమేశ్ శర్మ
   2) అశోక్ సింగ్ ఠాకూర్
   3) విక్రమ్ సేథి
   4) రాజీ మేనన్
10. ప్రజారోగ్య సంరక్షణపై తొమ్మిదో జాతీయ శిఖరాగ్ర సమావేశం ఎక్కడ జరిగింది?
    1) ఒడిశా 2) మహారాష్ట్ర
    3) ఉత్తరాఖండ్ 4) ఉత్తరప్రదేశ్
11. ప్రపంచ పౌర రక్షణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    1) మార్చి 1 2) మార్చి 2
    3) మార్చి 3 4) మార్చి 4
12. ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లా మనాలో ఇటీవల జరిగిన హిమపాతం నుంచి దాదాపు 14 మంది బీఆర్వో కార్మికులను రక్షించారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ ఏ మంత్రిత్వ శాఖ కింద పని చేస్తుంది?
    1) హోం శాఖ
    2) రోడ్డు రవాణా, హైవేస్ శాఖ
    3) రక్షణ శాఖ
    4) పర్యటక శాఖ
13. ఇటీవల డాల్ఫిన్ అంచనా నివేదిక ప్రకారం డాల్ఫిన్‌లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం?
    1) ఉత్తరప్రదేశ్ 2) బీహార్
    3) పశ్చిమబెంగాల్ 4) అసోం
14. భారతదేశ మొదటి 'ప్రపంచశాంతి' కేంద్రం ఎక్కడ ప్రారంభించారు?
    1) నోయిడా 2) బెంగళూరు
    3) గురుగ్రామ్ 4) ఘాజియాబాద్

సమాధానాలు

1. 3	2. 2	3. 3	4.4
5. 2	6. 4	7. 4	8.2
9. 2	10.1	11.1	12.3
13.1	14.3		

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639